TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :136 prajadivvs57@gmail. com సోమవారం 23, మార్చి 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-



# దేశసేవలో... మోడీ అరుదైన రికార్డు

**అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తిగా ఘనత**

**గుజరాత్ ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా అత్యధిక రోజులు అధికారం చేపట్టిన మోడీ**

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మనదేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన రికార్డును ప్రధాని మోదీ ఆదివారం రోజు సొంతం చేసుకున్నారు. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలను అందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. మార్చి 22 (ఆదివారం) నాటికి గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకున్నారు. దీంతో పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలైంది.

**దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా సేవలు**

దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించిన రికార్డు నరేంద్రమోదీ పేరిట ఉంది. సీఎంగా సేవలు అందించే అవకాశం ఆయనకు నాలుగుసార్లు లభించింది. 2001 అక్టోబరు 7 నుంచి 2002 డిసెంబరు 22 వరకు, 2002 డిసెంబరు 22 నుంచి 2007 డిసెంబరు 22 వరకు, 2007 డిసెంబరు 23 నుంచి 2012 డిసెంబరు 20 వరకు, 2012 డిసెంబరు 20 నుంచి 2014 మే 22 వరకు నాలుగు దఫాలు ఆయన సీఎంగా వ్యవహరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన తొలి ప్రధానమంత్రిగానూ మోదీ నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ..మిగతా 2లో

## ఇజ్రాయెల్‌లోని.... 'లిటిల్ ఇండియా'పై ఇరాన్ క్షిపణుల దాడి



పశ్చిమాసియాలో ఉద్రిక్తత మంటలు చల్లారడం లేదు. అమెరికా-ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తుంటే ఇరాన్ ప్రతిఘటిస్తోంది. దీంతో యుద్ధం మొదలై రెండు ..మిగతా 2లో



2

**కూకటి వేళ్లతో పెకిలించిన.. బిఆర్ఎస్ మళ్లీ మొలిచే**

## అవకాశం లేదు

**కేసీఆర్‌కు దూరదృష్టి లేక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు: మహేష్ కుమార్ గౌడ్**

## ప్రతిభ ఉంటే... ప్రపంచం

# తల వంచుతుంది

**మూసి పునర్జీవంపై విపక్షాల మొసలి కన్నీళ్లను ప్రజలు నమ్మడం లేదు**

**సాంకేతిక విద్య వైపు యువత దృష్టి సారించాలి**

**రైతులు పంట మార్పిడితో ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయాలి**

**వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో గెలిచిన అభ్యర్థికి మంత్రి పదవి ఖాయం**

**కెసిఆర్ కేటీఆర్ హరీష్ తో విభేదాలున్నా అభివృద్ధిలో వివక్ష చూపలేదు**

**45 రోజుల్లో గా ప్రతి ఒక్కరి ఖాతాలోకి రైతు భరోసా జమ**

**రైతు భరోసా నిధులు విడుదల సభలో సీఎం రేవంత్**



2029లోనూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్ధిపేటలో కాంగ్రెస్ గెలవాలని సిద్ధిపేటలో గెలిచి ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ సిద్ధిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన రైతుఉత్సవాల సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, హరీశ్ రావు టార్గెట్‌గా సంచలన వ్యాఖ్యలు చేశారు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ పోటీ పడింది. కానీ ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చారు. 2023లో మాకు అధికారం ఇచ్చారు. 2029 మళ్లీ మాకే అధికారం ఇవ్వబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. సిద్ధిపేటను1984 నుంచి 2029 ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని సీఎం అన్నారు. మార్పు చేసి చూస్తే మంచి జరుగుతుందో మీరే చూడాలన్నారు. మల్లన్నసాగర్, ఏటిగడ్డ కిష్టాపూర్ వంటి సమస్యలు వచ్చిన నాడు మేము నిలబడ్డామని ఈ ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ వ్యవహరించినట్లు మేము వ్యవహరించడం లేదన్నారు. నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామన్నారు. మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం ..మిగతా 2లో



## ఇంధన భద్రతపై ప్రధాని సమీక్ష

**విద్యుత్ పెట్రోలియం ఎరువుల నిలువలపై చర్చలు**

**యుద్ధ పరిస్థితులను నిశితంగా గమనించాలని ఆదేశం**

ఇరాన్,అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని మోడీ, మంత్రులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, జైశంకర్, నిర్మలా సీతారామన్, హర్దీప్‌సింగ్ పూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్రోలియం, విద్యుత్, ఎరువులు వంటి కీలక రంగాలలోని పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నిత్యావసరాల కొరత లేకుండా చూడాలని ప్రధాని ఆదేశించారు. ఇంధన ..మిగతా 2లో

**ఈనెల 25న...పార్టీ మారనున్న**

## జీవన్ రెడ్డి

2

**పార్టీ మారకుండా చివరి ప్రయత్నం చేయనున్న టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్..!**



## డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు కఠినతరం

**కొత్తగా ఆన్‌లైన్ టెస్ట్ తప్పనిసరి**

తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో రాష్ట్ర రవాణా శాఖ కీలక మార్పులు తీసుకువస్తోంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టే లక్ష్యంతో ఇకపై లైసెన్స్ పొందాలంటే కొత్తగా ఓ ఆన్‌లైన్ పరీక్షను తప్పనిసరి చేయనుంది. ఇప్పటికే ఉన్న లెర్నర్ లైసెన్స్ డ్రైవింగ్ టెస్ట్‌లకు అదనంగా ..మిగతా 2లో

**దేశవ్యాప్తంగా పీపీపీ విధానంలోనే**

## అభివృద్ధి పనులు

**ఎయిర్‌పోర్టులు, ప్రాజెక్టుల నిర్మాణంలో అమలుకు కేంద్రం సిద్ధం**

**అమరావతిలో నివసించే వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుంది : సీఎం చంద్రబాబు**



2




**మాజీ సీఎం రోశయ్య స్ఫూర్తితో**

## పాలన సాగిస్తున్నాం

2

**ఆర్యవైశ్యులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి**

**ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుంది**

**శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**


**సమూలంగా మారనున్న....**

## పాలిటెక్నిక్ ఐటీఐల భవిష్యత్

**నైపుణ్యాభివృద్ధిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

**యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి పాలిటెక్నిక్, ఐటిఐ కేంద్రాలు**


తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం ..మిగతా 2లో




**48 గంటల్లోగా...**

## హర్మూజ్ జల సంధిని తెరవాలి



2

**ట్రంప్ హెచ్చరికలను బేఖాతరు చేసిన ఇరాన్**

# ప్రతిభ ఉంటే... ప్రపంచం తల వంచుతుంది

మొదటి పేజీ తరువాయి...

లేదనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం, ప్రజల మేలు కోసం మాట్లాడాలి. కానీ ఏమి జరగవద్దు వీళ్లను ఏమీ చేయనివ్వొద్దు అంటే అది ప్రజల పట్ల పగతో వ్యవహరించినట్లేనన్నారు. ప్రతిపక్షం బాధ్యత ఇది కాదన్నారు. అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా ముఖ్యమంత్రినై సిద్ధిపేటకు రాలేదా 2029లో మళ్లీ గెలిచి సిద్ధిపేటకు వస్తామన్నారు.

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుతో భిన్నాభిప్రాయాలు**

ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే నా దృష్టి అని సీఎం చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుతో



రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కానీ వారి నియోజకవర్గాల్లో కూడా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ మా నిజాయితీ నిరూపించుకున్నామన్నారు. నర్మెట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు నేను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయి. కావాలనుకుంటే నేను ఈ ఫ్యాక్టరీని కొడంగల్ కు తీసుకువెళ్లకపోయేవాడినా, కానీ ఇక్కడి రైతుల కోసం ఇక్కడే నిర్మించాం. ఆ తర్వాతే తన నియోజకవర్గానికి ఒకటి ఇవ్వమని మంత్రులను కోరుతున్నానని చెప్పారు. నేను వివక్ష చూపడంలేదన్నారు. వివక్ష గురించి మాట్లాడితే 2014 నుంచి 2023 వరకు కొడంగల్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చారు, మేమొచ్చాక ఈ ప్రాంతానికి నేను ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామన్నారు. వివక్ష మా ఇంట వంట లేదన్నారు. బీఆర్ఎస్ నేతలను చూసి చూసి ప్రజలను వేయమన్నారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం మేము పని చేయమన్నారు. నాకు వ్యవసాయం తెలుసని చీడపురుగులకు ఏ మందు వేయాలో తనకు బాగా తెలుసన్నారు.

## ఇంధన భద్రతపై ప్రధాని సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

మార్కెట్‌లో మారుతున్న పరిస్థితులను నిశితంగా గమనించాలన్న మోడీ. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు ప్రపంచ సరఫరా గొలుసులను ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో ప్రధాని నివాసంలో కీలక సమావేశం జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా సులభమైన లాజిస్టిక్స్, స్థిరమైన సరఫరా, సమర్థవంతమైన పంపిణీ వ్యవస్థలను కొనసాగించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చెప్పాయి. కొరతను నివారించడం, సేవలను స్థిరంగా ఉంచడం కీలక ప్రాధాన్యతలుగా చూస్తున్నట్లు పేర్కొన్నాయి. ప్రపంచ ఇంధన మార్కెట్‌లో ఏవైనా మార్పులు వస్తే వేగంగా స్పందించేందుకు నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు.

## దేశవ్యాప్తంగా.... పీపీపీ విధానంలోనే అభివృద్ధి పనులు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటును 15 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా, అమరావతిని ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని, అక్కడ నివసించే వారు మిగతా వారికంటే 20 ఏళ్లు ఎక్కువ జీవించేలా అత్యుత్తమ వాతావరణం కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే ఏపీ రాజధానిలో జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉండేలా చూస్తామని చెప్పారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర అభివృద్ధికి తాను చేసిన కృషిని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. “1990లలో ఇంటర్నెట్ కొత్తగా వచ్చినప్పుడు ఐటీ కంపెనీలను తీసుకురావడానికి ఎంతో శ్రమించాను. ఢిల్లీ వెళ్లి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం పెట్టాలని కోరాను. నాటి ప్రధాని వాజ్‌పేయితో చర్చించి టెలికాం సంస్కరణలు తీసుకువచ్చాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించాం. ట్రిపుల్ ఐటీ, నల్సార్, జీనోమ్ వ్యాలీ వంటివి నా కృషితోనే సాధ్యమయ్యాయి” అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని, భవిష్యత్తులో ప్రపంచ డేటా సెంటర్లన్నీ భారత్‌కే వస్తాయని జోస్యం చెప్పారు. ప్రస్తుతం హార్టికల్చర్, ఆక్వాకల్చర్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, గ్రీన్, సోలార్ ఎనర్జీని కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో తాము ప్రవేశపెట్టిన పీపీపీ విధానంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు, ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేసిన చంద్రబాబు, ఇకపై రాష్ట్రాన్ని వేగంగా ప్రగతి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు.

## సమూలంగా మారనున్న.... పాలిటెక్నిక్ ఐటీఐల భవిష్యత్

మొదటి పేజీ తరువాయి...

తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.



## రాజాపేటలో హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

రాజాపేట పట్టణంలో విశ్వ హిందూ పరిషత్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న జరిగే హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర సందర్భంగా పోస్టర్ ఆదివారం ఆవిష్కరణ చేశారు. సర్పంచ్ కోయ మధు, విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షులు భోగ జ్ఞానేందర్, బజరంగ్ దళ్ మండల సంయోజక్ సట్టు రవీందర్,దాచపల్లి రాజు,సట్టు తిరుమలేష్,మేకల రమేష్, ఎర్రగోకుల జశ్వంత్,గుర్రం నర్సిములు, ఆడెపు గణేష్,మార్క శివ,బీరప్ప, వేణు,సంజీవరెడ్డి,నవీన్, చిన్న,పరుశురాం గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈనెల 25న... పార్టీ మారనున్న జీవన్ రెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పార్టీలో తనకు సరైన గౌరవం లభించడం లేదన్న తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన, కాంగ్రెస్‌ను వీడాలని దాదాపుగా నిర్ణయించుకున్నారు. ఈ పరిణామం తెలంగాణ కాంగ్రెస్‌లో కలకలం రేపుతోంది.ఈ సంక్షోభాన్ని నివారించేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇతర హైకమాండ్ ప్రతినిధులు కూడా ఫోన్‌లో మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే, వారి ప్రతిపాదనలను జీవన్ రెడ్డి సున్నితంగా తిరస్కరించినట్లు తెలిసింది. “సారీ శ్రీధర్, లక్ష్మణ్” అంటూ, తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి పార్టీలో కొనసాగలేనని స్పష్టం చేసినట్లు సమాచారం.ఈ నెల 25వ తేదీన తన అనుచరులతో కలిసి మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేసేందుకు జీవన్ రెడ్డి ముహూర్తం ఖరారు చేసుకున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇందుకోసం జగిత్యాలలో ఓ ఫంక్షన్ హాల్‌ను కూడా బుక్ చేశారని చెబుతున్నారు. “దేవుడు శాసించాడు, మానవుడు అనుసరిస్తాడు” అని తన కార్యకర్తల వద్ద వ్యాఖ్యానించడం ఆయన నిర్ణయం ఎంత నిశ్చయంగా ఉందో సూచిస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేస్తానని జీవన్ రెడ్డి హెచ్చరించడంతో అధిష్ఠానం ఈ విషయాన్ని మరింత తీవ్రంగా పరిగణిస్తోంది. ఆయన్ను బుజ్జగించేందుకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా జగిత్యాలకు వెళ్లే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




## కూకటి వేళ్లతో పెకిలించిన.. బిఆర్ఎస్ మళ్లీ మొలిచే అవకాశం లేదు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర అభివృద్ధిపై దూరదృష్టి, విజన్ లేక ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేశారని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోటల్ వివేరాలో డిసిసి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అప్పుల వల్ల నేటికీ 6,500 కోట్ల రూపాయలు వడ్డీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. 10 ఏళ్లు పరిపాలించి 8 లక్షల కోట్ల రూపాయల అప్పుడు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తోశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే అవకాశాలు వాటి అంతట అవే వస్తాయన్నారు. భారతదేశ నిర్మాణంలో రాహుల్ గాంధీ కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ నిర్మాణంలో బిజెపి నాయకుల కుటుంబ సభ్యుల పాత్ర ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కొద్దో గొప్పో సావర్కర్ గురించి చెప్పుకుంటే బ్రిటిష్ వారి కాళ్ళ వద్ద మోకరిల్లిన సంఘటనలు మాత్రమే ఉన్నాయన్నారు. బిజెపి చెప్పుకునే నాయకులు లేక కాంగ్రెస్ పార్టీ నాయకులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 40 వేల ఉద్యోగాలకు మించి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 67 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద ప్రజలకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. అర్హులైన పేద కుటుంబంలో కుటుంబ పెద్ద మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. బిఆర్ఎస్ తెలంగాణలో ఇక మొలిచే అవకాశం లేదని రాష్ట్ర ప్రజలు కూకటివేళ్లతో సహా పెకిలించే శారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

## దేశసేవలో... మోడీ అరుదైన రికార్డు

మొదటి పేజీ తరువాయి...



బీజేపీ సాధించిన ఘన విజయాల్లో మోదీ పాత్రే కీలకం.

**దేశ వికాసం కోసమే పనిచేశాను : మోదీ**

ప్రభుత్వాధినేత హోదాలో 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 2025 అక్టోబరులో దేశ ప్రజలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు చెప్పారు. 2001లో గుజరాత్ సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, దేశ వికాసం కోసమే తాను పనిచేశానని ఆయన తెలిపారు. భీకర భూకంపం నుంచి గుజరాత్ రాష్ట్రం కొద్దికొద్దిగా కోలుకుంటున్న తరుణంలో తాను తొలిసారి గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశానని, అది చాలాపెద్ద పరీక్షా కాలమని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ సమయానికి గుజరాత్‌ను రాజకీయ అస్థిరత, సూపర్ సైక్లోన్ విపత్తు, దారుణమైన కరువులు కుదిపేశాయని చెప్పారు. ఈ సవాళ్లను చూసి, ఎలాగైనా గుజరాత్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని తాను లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన తెలిపారు. కొత్త ఆశ, కొత్త శక్తితో సీఎంగా తొలి టర్మ్‌లో పనిచేశానని మోదీ పేర్కొన్నారు.

**అమ్మ సలహాలే నా ప్రజా జీవితానికి మార్గదర్శకాలు**

పేదల కోసమే పనిచేయమని, ఎన్నడూ లంచం తీసుకోవద్దని తల్లి ఇచ్చిన సలహాలే తన ప్రజా జీవితానికి మార్గదర్శనాన్ని అందించాయని ప్రధాని మోదీ గతేడాది అక్టోబరులో తెలిపారు. తన పాలన వల్ల కరువు ప్రభావిత, ఆర్థిక బలహీన గుజరాత్ రాష్ట్రం సుపరిపాలనకు పవర్ హౌజ్‌గా మారిపోయిందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం పాలనాపరమైన, విశ్వాసపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ 2013లో తనను ప్రధానమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించిందని మోదీ తెలిపారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో భారత ప్రజలంతా కలిసి తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. గత 11 ఏళ్ల పాలనలో 25 కోట్ల మందికిపైగా దేశ ప్రజలను పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చానని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ప్రధానమైన ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందన్నారు. నారీ శక్తి, యువ శక్తి, రైతుల సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మోదీ పేర్కొన్నారు. దేశ రాజ్యాంగ విలువలకు బలమిచ్చే వికసిత భారత్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఇజ్రాయెల్‌లోని.... 'లిటిల్ ఇండియా'పై ఇరాన్ క్షిపణుల దాడి

మొదటి పేజీ తరువాయి...

వారాలు దాటినా ఎక్కడా ఆగుతుంతో అంతుచిక్కడం లేదు. తాజాగా ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రంపై దాడికి ప్రతికారంగాఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడుతోంది. తాజాగా భారత సంతతికి చెందిన వారు అత్యధికంగా ఉంటే లిటిల్ ఇండియాగా పిలువబడే డియోనా నగరాన్ని ఇరాన్ క్షిపణులు తాకడం కలకలం రేపుతుంది. ఈ దాడుల్లో 30 మంది గాయపడినట్లు తెలుస్తోంది. టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సమాచారం ప్రకారం డియోనా నగరంలో భారత సంతతి ప్రజలు అధికంగా ఉన్నారు. 1950 - 1960ల కాలంలో భారత్‌లోని యూదు కమ్యూనిటీకి చెందిన అనేక కుటుంబాలు ఇజ్రాయెల్‌కు వలస వెళ్లాయి. వీరిలో అత్యధికులు మహారాష్ట్రకు చెందిన వారు కాగా, కేరళ, కోల్‌కతా నుంచి వెళ్లిన వారు కూడా ఉన్నారు. ఈ నగర ప్రస్తుతం జనాభాలో దాదాపు 30 శాతం మంది భారత సంతతి వారే. ప్రస్తుతం ఇక్కడ సుమారు 7,500 మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇటీవల మిజోరం, మణిపూర్ ప్రాంతాల నుంచి కూడా కొందరు ఇక్కడికి వలస వెళ్లారు. ఇక్కడ వీరిలో చాలా మంది మరాఠీ అనర్గళంగా మాట్లాడతుంటారు. అక్కడక్కడా హిందీ మాటలు కూడా వినిపిస్తుంటాయి. స్థానిక దుకాణాల్లో సోన్‌పాప్‌డి, గులాబ్ జామున్, పాప్రి చాట్, భేల్‌పురి వంటి భారతీయ వంటకాలు విరివిగా లభిస్తుంటాయి. అయితే ఇక్కడి భారతీయుల్లో ఎక్కువ మంది వజ్రాల వ్యాపారులుగా, ఐటీ నిపుణులుగా రాణిస్తున్నారు. 2025లో ఇక్కడ నిర్వహించిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు విశేష స్పందన లభించింది.

## 48 గంటల్లోగా... హర్మూజ్ జల సంధిని తెరవాలి

**ట్రంప్ హెచ్చరికలను బేఖాతరు చేసిన ఇరాన్**



హర్మూజ్ జలసంధిపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఆదివారం ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు వెలువరించారు. 48 గంటలలో ఇరాన్ పూర్తి స్థాయిలో హర్మూజ్ జలసంధిని పూర్తి స్థాయిలో రాకపోకలకు తిరిగి ప్రారంభించాల్సి ఉంది. లేకపోతే ఇరాన్ ఇందన కేంద్రాలపై అమెరికా దాడులకు దిగుతుందని ట్రంప్ తెలిపారు. దాడులు తీవ్రస్థాయిలో ఉంటాయి. పలు ఇంధన కేంద్రాలను దెబ్బతీస్తామని తెలిపిన ట్రంప్ వీటిలో మొదటి దాడి అత్యంత భారీ స్థాయిలో ఉంటుందని స్పందించారు. ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్‌కు చెందిన అతి పెద్ద బషేర్ అణు ఇంధన కేంద్రం,లేదా టెహరాన్‌కు దగ్గరిలోని సహజ వాయువు కేంద్రం దామావంద్‌పై దాడులు ఉంటాయని తెలిపారు.తమ డెడ్‌లైన్ మేరకు ఇరాన్ స్పందించకపోతే తమ చర్యలు అత్యంత భయానకంగా ఉంటాయని ట్రంప్ తెలిపారు. ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ వెంటనే తిప్పికొట్టింది.ఆయన హెచ్చరికలకు జవాబు ఏమీ ఇవ్వకుండా ఇజ్రాయెల్‌కు చెందిన రెండు ప్రధాన నగరాలపై దాడులు చేసింది.ట్రంప్ 48 గంటల హర్మూజ్ గడువు, దీనిని ఇరాన్ బేఖాతరు చేయడంతో మధ్యప్రాచ్య యుద్ధం ఇప్పుడు మరింత ప్రమాదకర మలుపు తిరుగుతుందనే భయాలు నెలకొన్నాయి. తమ అణు స్థావరాలపై ఎటువంటి దాడులు జరిగినా వీటికి స్పందనగా వెంటనే గల్ఫ్ దేశాల్లోని పలు చమురు కేంద్రాలు, క్షేత్రాలపై దాడులు జరుగుతాయని ఇరాన్ హెచ్చరించింది. తాము హర్మూజ్ జలసంధి మార్గంలో తమ దేశ శత్రు నౌకలు కాకుండా ఇతర నౌకలను అనుమతిస్తామని మరోసారి ఇరాన్ ఆదివారం తెలిపింది. ట్రంప్ ఘాటు హెచ్చరికల గురించి స్పందించకుండా ఈ విషయం తెలిపారు.

## డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనలు కఠినతరం

మొదటి పేజీ తరువాయి...

ఈ 'రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్' పరీక్షను తీసుకువస్తున్నారు. ఈ కొత్త విధానం ఏప్రిల్ మొదటి వారం నుంచి అమలులోకి రానుంది. కొత్త నిబంధన ప్రకారం ఎల్ఎల్ఆర్ కోసం దరఖాస్తు చేసే ముందే అభ్యర్థులు మూడు గంటల పాటు ఆన్‌లైన్‌లో రోడ్డు భద్రతా పాఠాలు వినాలి. డ్రైవింగ్‌లో చేసే చిన్న పొరపాట్లు ఎలా ప్రాణాంతకంగా మారతాయో వీడియోల రూపంలో వివరిస్తారు. కెమెరా ఉన్న కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా ఇంట్లో నుంచే ఈ పరీక్ష రాయవచ్చు. ఇందులో ఉత్తీర్ణులై సర్టిఫికేట్ నంబర్ పొందాకే లర్నింగ్ స్లాట్ బుక్ చేసుకోవడానికి వీలవుతుంది.దేశవ్యాప్తంగా ఏటా 1.7 లక్షల మంది, తెలంగాణలో సుమారు 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మరణాల సంఖ్యను తగ్గించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే రవాణా శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రారంభించి, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని అధికారులు యోచిస్తున్నారు. దీనికోసం నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేస్తోంది. లైసెన్స్ పొందడం కొంత కఠినంగా మారినా, ఈ విధానం రోడ్డు ప్రమాదాల నియంత్రణకు దోహదపడుతుందని అధికారులు విశ్వసిస్తున్నారు.

## మాజీ సీఎం రోశయ్య స్ఫూర్తితో పాలన సాగిస్తున్నాం

ఆర్య వైశ్యులు ఊరికి ఒక్కరు ఉన్నా ఆధిపత్యం చూపిస్తుంటారు. తెలంగాణ పునర్ నిర్మాణం లో ఆర్య వైశ్యలది కీలక పాత్ర ,తెలంగాణ ఆర్థిక అభివృద్ధి లో భాగస్వాములు ఆర్య వైశ్యులు అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగిన శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి. హాజరైన ఏపీ మంత్రి టీజీ భరత్ ,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,ఆర్య వైశ్య ప్రముఖులు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు 6 మున్సిపల్ చైర్మన్ పదవులతోపాటు ఒక మేయర్ పదవి ఇచ్చి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాం అని తెలిపారు. రాజరికం లో అధికారం మారాలంటే హింస తప్పనిసరిగా ఉండేది.కానీ మహాత్మా గాంధీ ఒక్కరే అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని వివరించారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింస,సహాయ నిరాకరణ,ఉప్పు సత్యాగ్రహంతో పారదోలిన గొప్ప తత్వవేత్త గాంధీ అన్నారు. దేశ అభివృద్ధిలో ఆర్య వైశ్యులు భాగస్వాములు,అవకాశాలు వచ్చినా రాకున్నా క్రమశిక్షణ ఉల్లంఘించకుండా ఓపిక తో ఉంటారు అని కొనియాడారు. నాకు ఇష్టమైన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి రోశయ్య,ఆయన తో వాదించడం ,ప్రశ్నించడం గౌరవంగా ఉండేదని గుర్తు చేశారు. రోశయ్య విగ్రహం లక్డీకాపూల్ లో పెట్టి ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తున్నాం అని చెప్పారు. టీ జీ వెంకటేష్ కూడా రాయలసీమ లో ఇతరులకు దీటుగా గెలిచి రాజకీయాలు చేస్తున్నారని అభినందించారు.ఆర్య వైశ్యులకు సముచితమైన స్థానం కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మీ ఆలోచన లే ప్రభుత్వం విధానం, మీ గౌరవానికి భంగం కలగకుండా చూస్తాం అని చెప్పారు. గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించినందుకు అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి గుడ్ బై ..
# 40 ఏళ్ల అనుబంధానికి తెర!

**-ఆత్మగౌరవం కోసమే రాజీనామా..**
**25న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా**
**- ఫిరాయింపుదారుల చేతిలో పార్టీ..**
**ప్రజాస్వామ్య స్వేచ్ఛ కోసమే ఈ నిర్ణయం**
**- జగిత్యాల ప్రజలతో అనుబంధం శాశ్వతం**
**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి భావోద్వేగం**





**జగిత్యాల/ ప్రజా దివాస్ మార్చి 22** సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన నేతగా, ప్రజా పక్షపాతిగా నిలిచిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత కొంతకాలంగా జిల్లా రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జగిత్యాలలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తన మనోవేదనను పంచుకున్నారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమైనప్పటికీ, ఆత్మగౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుదారులు పార్టీని నడిపిస్తుంటే, దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడిన వారి హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను తీవ్ర అసహనానికి గురిచేశాయని, తన సమస్యకు అధిష్టానం వద్ద కూడా పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.తాను మంత్రిగా ఉన్న సమయంలోనే రైతుల కోసం సొంత ప్రభుత్వంపై ధర్నా చేశానని, విద్యుత్ బిల్లుల తగ్గింపు కోసం ఎమ్మెల్సీగా పోరాడానని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణ కరువు బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మండలిలో ఒంటరి పోరాటం చేసినా, ఇప్పుడు తన స్వేచ్ఛకు భంగం కలగడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెల 25వ తేదీన తన రాజకీయ సహచరులు, అభిమానులు మరియు శ్రేయోభిలాషులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. ఆ రోజే అధికారికంగా రాజీనామా సమర్పించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని తెలిపారు. పార్టీతో బంధం తెగిపోయినా, జగిత్యాల ప్రజలతో తన అనుబంధం చివరి శ్వాస వరకు కొనసాగుతుందని ఆయన భావోద్వేగంతో ముగించారు.

# వేములవాడ నూతన కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణకు పద్మశాలి కులబంధువుల ఘన సన్మానం

**- వేములవాడ 25వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటా: కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ**

**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 22** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డుకు నూతనంగా కౌన్సిలర్ గా ఎన్నికైన కొక్కుల బాలకృష్ణ (రాజు)ను పద్మశాలి కులబంధువులు మరియు ఆత్మీయులు ఘనంగా సన్మానించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించి వార్డు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. తమ కుల బాంధవుడైన బాలకృష్ణ కౌన్సిలర్ గా ఎన్నికవ్వడం సంతోషకరమని కొనియాడారు. వార్డు అభివృద్ధిలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తారని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వార్డు సమస్యలను పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సన్మానం అనంతరం కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ మాట్లాడుతూ.. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు తనను గౌరవించి సన్మానించిన కుల బాంధవులకు, ఆత్మీయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము



చేయకుండా, 25వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు, వార్డు ప్రజలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మరక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 22** నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర గార్డెన్లో ఒ కి నా వా స్పోర్ట్స్ కరాటే అకాడమీ 35 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి చేశారు. తదుపరి అర్బన్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. గత 35 సంవత్సరాల నుండి ఒకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ ద్వారా అకాడమీ వేలాదిమంది విద్యార్థులను కరాటే క్రీడాకారులుగా క్రీడాకారులను తీర్చిదిద్దడం అభినందనీయమని వారు పొగడారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కరాటే మాస్టర్ మన్నాన్ ఇలాగే ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని నా ఆకాంక్ష అని అన్నారు.కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుంది అని అన్నారు. కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్ వైపు ప్రోత్సహించాలని సూచించారు. కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అనంతరం అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ ఆది శ్రీనివాస్ కు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కె.వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వేములవాడ భీమేశ్వరాలయంలో భక్తుల సందడి



**వేములవాడ /ప్రజాదివాస్ మార్చి 22** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుండే వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్లలో వేచి ఉన్నారు.భక్తులు ముందుగా పవిత్ర స్నానాలు ఆచరించి, అనంతరం భీమేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారుమోగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు.

# బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం శీలం స్వామి



**ముస్తాబాద్/ మార్చ్ 22 ప్రజా దివాస్** మొన్న శాసన సభలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క 2026-27 సంవత్సరంకు గాను 3,24,234 కోట్ల తెలంగాణ బడ్జెట్ ను ప్రవేశపెట్టి అందులో బీసీ సమాజాన్ని పూర్తిగా నిరాశపరుస్తూ 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం బీసీకు అన్యాయం చేయడమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ప్రభుత్వం చేసిన కులగణన సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు సుమారు 56% జనాభా ఉందని తెలిపినప్పటికీ ప్రతి ఏటా బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. 3 లక్షల 24 వేల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం 3.85 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించి బీసీలకు మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూసిన గాని ఈ బడ్జెట్ బీసీలకు ఏమాత్రం కూడా సరిపోదని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 కు గాను 9200 కోట్లు కేటాయించి అందులో 2080 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అలాగే 2025-26 కు గాను 11,405 కోట్లు కేటాయించి సుమారు 3000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, కనీసం కేటాయించిన డబ్బులైనా పూర్తిగా బీసీల సంక్షేమానికి, అభివృద్ధి కొరకు ఖర్చు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా చేస్తే బీసీలు ఆర్థికాఅభివృద్ధి ఏ రకంగా జరుగుతుందని దుయ్యబట్టారు. బీసీ జనాభా ప్రాతిపదికన కేటాయింపులు లేవని, బీసీ సబ్ ప్లాన్ లేదని, కులగరణ ఆధారంగా కూడా నిధులు కేటాయించలేదని, ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్నటువంటి అన్యాయమేలని బీసీల పట్ల రేవంత్ రెడ్డి సర్కారుకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ బడ్జెట్ లో నైనా కనీసం బీసీలకు 30 వేల కోట్లయినా కేటాయించితే బాగుండేదని ఏదేమైనా బీసీల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ అని మండిపడ్డారు

**సిరిసిల్ల పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.**




**సిరిసిల్ల మార్చి 22 ప్రజా దివాస్** గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ మరియు వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన కాంగ్రెస్ సీనియర్ నేత రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ గారు, సీనియర్ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కట్కం మృత్యుంజయం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ గారు ముఖ్య వ్యాఖ్యలు చేశారు.జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ గారి ప్రగతిశీల ఆలోచనలతో ప్రేరణ పొందుతూ, గ్రామ స్థాయి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.గ్రామ పంచాయతీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరూ కలిసి ప్రజల అభివృద్ధి కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.అభివృద్ధి అనుభవం ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానిస్తూ, వారికి పార్టీ తరపున ఘన స్వాగతం పలికారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కొన్ని ప్రాంతాలు వెనుకబడ్డాయని విమర్శించారు. ముఖ్యంగా సిరిసిల్ల పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి లోపించిందని పేర్కొన్నారు.గంభీరావుపేట వంటి మండలాలు పూర్తిగా వెనుకబడిపోయాయని, దీనికి గత పాలకులే బాధ్యులని అన్నారు.ఇకపై కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని, రైతులు, బలహీన వర్గాలు, కార్మికుల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ స్థాయిలో పార్టీ బలపర్చడం కోసం వర్కర్లు, నాయకులు కలిసి పనిచేయాలని సూచించారు.ఎన్నికలలో విజయం సాధించేందుకు ప్రతి వార్డ్, ప్రతి గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అభివృద్ధి, పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.

# తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

## - “అంకెల గారడీ, ప్రజల మోసం”
## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్



**పెద్దపల్లి మార్చ్ 22ప్రజాదివాస్** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్ట మధుకర్ కలిసి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినదిగా, తెలంగాణను తిరోగమనంలోకి నెట్టేదిగా ఉందని విమర్శించారు. పథకాలకు గండికొట్టి, స్కామ్‌లను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.బడ్జెట్‌లో చూపిన రూ.3,24,234 కోట్ల అంకెలు గారడీ తప్ప ఏమీ కాదని, రాష్ట్ర ఆదాయం కూడా తగ్గిందని పేర్కొన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే పన్నుల రాబడి పడిపోయిందని తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో రావు నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే టాప్ రాష్ట్రంగా ఎదిగిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో వెనుకబడుతోందని విమర్శించారు.ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, వాటికి కేటాయించిన నిధులను కూడా తగ్గించిందని తెలిపారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం, యువతులకు స్కూటీల పథకానికి సరైన కేటాయింపులు లేవని అన్నారు.వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధుల్లో కోత పెట్టడాన్ని తప్పుబట్టారు. రైతు భరోసా నిధులు పెంచకుండా యథాతథంగా ఉంచడం రైతులకు అన్యాయం అని అన్నారు. ధాన్యానికి బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు.దళితుల అభ్యున్నతి కోసం హామీ ఇచ్చిన పథకాలను కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని, అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మొత్తంగా ఈ బడ్జెట్ ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తెచ్చేలా ఉందని, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వెనుకబడుతోందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.ఈ ప్రెస్ మీట్ లో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారదాసు మారుతీ, పూదరి చంద్ర శేఖర్, కేధం కిషోర్, అఫ్జల్ బాబా, ప్రేమ్ కుమార్, గాజుల అరుణ్, నేరటి శ్రీనివాస్ బొడ్డుపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, దాసరి బాలరాజు, కుమార్ నాయక్, మేకల కొమురయ్య, కుమార్ యాదవ్, బోన్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో బ్రేక్ ఇన్స్పెక్టర్

- ప్రమాదంలో వోల్వో డ్రైవర్లు
- ఫిట్ నెస్ లేని వాహనాలకు అనుమతులు
- ఓబీ కంపెనీలు..ఇసుక ర్యాంపుల వైపు చూడని అధికారులు
- ఉపన్యాసాలకేనా..నిబంధనలు
- ఆర్టీఏ అధికారులు చర్యలు చేపట్టాలని పూనెం సరోజ డిమాండ్



**మార్చి 22 భద్రాద్రి కొత్తగూడెం ప్రజాదివాస్** మణుగూరు...మణుగూరు సింగరేణి ఏరియాలోని దుర్గ,గౌరవ్ ఓబీ కంపెనీలలో నడిచే వోల్వో వాహనాలు ఫిట్ నెస్ లేకుండానే ఎన్నో ఏళ్లుగా కాలం వెళ్లదీస్తున్నారని..ఎటువంటి రక్షణ నియమాలను పాటించకుండానే ఓబీ కంపెనీల మణుగూరు ఏరియా బాధ్యులు వ్యవహరిస్తున్నారని మణుగూరు అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. వోల్వో వాహనాల్లో ఉండాల్సిన కనీస వసతులు కూడా లేకుండా డ్రైవర్ల చేత ప్రమాదకరమైన పనులు చేయించుకుంటున్నారని అన్నారు.డ్రైవర్లు కూర్చుని డ్రైవింగ్ చేసే సీట్లు కూడా సరిగా లేవన్నారు.ఫిట్ నెస్ లేని వాహనాలతో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని..కానీ డ్రైవర్లు ఎవరైనా నిజాలను బయటకు చెబితే ఉద్యోగం నుండి తీసేస్తామని కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.ఇదంతా చూడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో కనీసం మణుగూరు రాకుండా ఓబీ కంపెనీల నిర్వాహకులకు సలాం కొడుతున్నారన్నారు.మరోవైపు రక్షణ చర్యలపై దృష్టి పెట్టాల్సిన అధికారులు నిద్ర నటిస్తున్నారని సరోజ ఆరోపించారు.ఓబీ కంపెనీల పరిస్థితి ఇలా ఉంటే ఇసుక ర్యాంపుల పరిస్థితి ఇంకా అగమ్యగోచరంగా ఉందన్నారు.ఇసుక ర్యాంపుల వద్దకు వచ్చే లారీ డ్రైవర్లు అధికంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారన్నారు.లారీల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు.లక్షల రూపాయల జీతాలు తీసుకునే కొందరు అక్రమ ధన దాహం వల్ల సామాన్య ప్రజలు ఎందుకు ఇబ్బందులు పడాలని ప్రశ్నించారు.డ్రైవర్లకు నియమ నిబంధనల పేరిట ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే సంబంధిత శాఖల అధికారులు ముశీదు ఓబీ కంపెనీల్లో ఉన్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరారు.మణుగూరు ఓబీ కంపెనీల్లో జరిగే అనేక ప్రమాదాలు బయటకు పొక్కకుండా అటు సింగరేణి అధికారులు ఓబీ నిర్వాహకులు జాగ్రత్తలు పడుతున్నారని ఆరోపించారు.అసలు బ్రేక్ ఇన్స్పెక్టర్ తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తే అసలు ప్రమాదాలకు తావే లేదన్నారు.ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు మణుగూరులోని ఓబీ కంపెనీలలోని ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహిసామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్సవం లో పాల్గొని సి ఏం కు పాలాభిషేకం చేసిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు



### రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం(ప్రజా పాలన) ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంతన్న
### మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్

**మార్చి 22 భద్రాద్రి కొత్తగూడెం ప్రజాదివాస్** ఆదివారం మణుగూరు మండలంలోని గుట్టమల్లారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం రైతు నేస్తం కార్యక్రమశీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే జరగనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమశీ సందర్భంగా మణుగూరు రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విక్షించిన సర్పంచ్ ు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతు సంఘ నాయకులు, రైతులు అందరు సంతోషంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియ చేసిన రైతులుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్,కూచి పూడి బాబు మాజీ శివాలయం ఛైర్మెన్,మణుగూరు మండల గ్రామపంచాయతీల సర్పంచ ులు గుట్టమల్లారం సర్పంచ్ కారం పూజిత, తిర్లాపురం పాయం చిట్టెమ్మ, విప్పాలసింగారం పాల్వంచ రాములు, కట్టుమల్లారం జగిడి ప్రసాద్, వైస్ సర్పంచలు కొమరం మధు కిరణ్ , గాండ్ల సురేష్, గోరట్ల కనకయ్య, వార్డ్ సభ్యులు ఊకే కృష్ణవేణి,మహిళా అధ్యక్షురాలు సౌజన్య, జిల్లా మహిళా సభ్యులు వరలక్ష్మి, ఆవుల సర్వేషరావు సీనియర్ నాయ కులు, జి వి,పాలమూరి రాజు, ఎనిక బాలకృష్ణ,బత్తుల శ్రీను,కొంగ్రెస్ కరకర్తలు, రైతు సోదర సోదిరిమనులు ఈరెల్లి కోటయ్య, అంచుమల్ల నరసింహారావు, ఆముదల శ్యామల, సుజాత ఊకే వీరయ్య మణుగూరు మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గరికపాటి క్షమాపణ చెప్పాలి

### మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య



**ఖమ్మం ప్రతినిధి మార్చి 22** ప్రజాదివాస్ పేద విద్యార్థుల విద్య ఆహా రం అలవాట్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు పై మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బలహీన వర్గాల పిల్లల చదువు పౌష్టికాహారం పై గరికపాటి చేసిన వా ఖ్యలు అమానుషం మేధావి వర్గంలో ఉంది ఇలాంటి వ్యాఖ్యలు చేయటం తగదని మల్లయ్య హెచ్చరించారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా యూకేజీ కాన్వకేషన్ వేడుక





**పెద్దపల్లి మార్చి 22 ప్రజాదివాస్** గాయత్రి విద్యానికేతన్, పెద్దపల్లి,యూకేజీ చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కాన్వకేషన్ వేడుకను స్థానిక ఆర్య వైశ్య భవన్ ఏసీ హాల్ యందు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల జీవితంలో మధురమైన జ్ఞాపకాలుగా నిలిచేలా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థి జీవితంలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్నారులు ఆడుతూ పాడుతూ నేర్చుకునే ఈ దశలో బలమైన పునాది ఏర్పడుతుందని, యూకేజీ పూర్తి చేసి మొదటి తరగతిలో అడుగుపెడుతున్న ఈ సందర్భాన్ని చిరస్మరణీయంగా మార్చడం మా లక్ష్యమని తెలిపారు. అలాగే పిల్లలు తమ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రేరేపించారు.

కార్యక్రమం ఎంతో ఆనందభరితంగా సాగింది. చిన్నారులు తమ గురువులు, తల్లిదండ్రులు మరియు స్నేహితుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ పాటలు పాడి, నృత్యాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. వారి అమాయకమైన ఉపన్యాసాలు, ప్రదర్శనలు హాజరైన వారిని మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, యూకేజీ ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ రజనీ దేవి , ప్రిన్సిపల్ విజయ్ ,గాయత్రి విద్యానికేతన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అందరి సమక్షంలో వేడుక విజయవంతంగా ముగిసింది.

# పాలేరు గ్రామంలో గాలికుంటు పశు వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలి

### - గ్రామ సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 22** ప్రజాదివాస్ జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామం నందు అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని గ్రామ సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు తెలిపారు. కూసుమంచి మండల పశు వైద్యాధికారి డాక్టర్ నీలాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వారి సహాయంతో ప్రతి ఆరు నెలలకు చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను సద్వి నియోగం చేసుకొని పశుసంపదను సం రక్షించుకొని ఆర్థికంగా లబ్ది పొందాలని తెలిపారు. ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం మార్చి 22 న నిర్వహిస్తున్నామని ప్రతి నాలుగు నెలలు నిండిన పశు వులకు సిబ్బంది తో టీకాలు వేయించాలని టీకాలు వేయించిన పశువుల ఆధార్ నెంబర్ గుర్తింపు ట్యాగ్ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని టీకాలువేయిం చిన తర్వాత ఫోన్లో ఓటీపీ ద్వారా నమోదు చేయించి సహకరించగలరని కోరారు. గాలికుంటు వ్యాధి అంటువ్యాధి వైరస్ వలన సోకుతుంది ఈ వ్యాధి వలన మరణశాతం తక్కువ అయినప్పటికీ పశు వులలో ఉత్పాతకశక్తి పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటుపడుతుంది ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశు వుల కంటే సంకరజాతి పశులలో ఎక్కువగా వస్తుందని, ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది ఈ వ్యాధి లక్షణాలు వివరించారు. రైతు తన పశువులకు తప్ప కుండా టీకాలు వేయించాలని తెలిపారు.